ప్రజల మాట ప్రగతి బాట

నాగార్జున సాగర్
నియోజకవర్గం

# పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలి

**• బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్**

పెద్దవూర, నవంబర్ 26: రాష్ట్రంలో పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని తుర్పు పూలగూడెం, చలకుర్తి, పడమర పూలగూడెం, నీమానాయక్ తండా, ఊరబావితండ, బెట్టితండా, పూల్యతండా, మల్లెవానికుంటతండా, కోమటికుంటతండా, బాసోని బావి తండా, ఎర్రకుంటతండా, జక్కలవారిగూడెం, ఊట్లపల్లి, గేమ్యానాయక్‌తండా, జగారం తండా, పులిచర్ల, కంసానిగుడెం, పోతునూరు ఎనిమిదిగూడెం, పెద్దవూర, చింతపల్లి, చింతపల్లితండా గ్రామాల్లో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచర్ నాయక్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ 36 ఏండ్లు అధికారంలో ఉన్న జానారెడ్డి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. దేశం తెలంగాణ రాష్ట్రంలోనే రైతులకు 24 గంటల కరెంట్ అమలు అవుతుందని తెలిపారు. కర్ణాటక మోడల్‌ను నమ్ముకుంటే కటిక చీకట్లే అని ఎద్దేవా చేశారు. రెండున్నరేండ్లతోనే సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కేసీఆర్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం అవుతుందని చెప్పారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.


నీమానాయక్‌తండాలో ప్రచారానికి హాజరైన జనం

### పోడు భూములకు పట్టాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే..

గిరిజనుల పోడు భూములకు పట్టాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నోముల భగత్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ ప్రజల మధ్యలో ఉండి పాలన సాగించలేదని ఎద్దేవా చేశారు. ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.


కోమటికుంటతండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

### ఆలోచించి.. ఓటేయాలి

ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటేయాలని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మూడో సారి కేసీఆర్ అధికారంలోకి రాగానే గిరిజన తండాల్లో తండాకు ఒక కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటక వెంకట్‌రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు జటావత్ రవినాయక్, ప్రధాన కార్యదర్శి కర్నాటి మునిరెడ్డి, యూత్ అధ్యక్షుడు సైదులు యాదవ్, రాష్ట్ర నాయకులు గోనె విష్ణువర్ధన్‌రావు, దేవాసని శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ నియెజకవర్గ అధ్యక్షుడు షేక్ అబ్బాస్, బీఆర్ఎస్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ బషీర్, నాయకులు గజ్జెల లింగారెడ్డి, కొట్టె బాలయ్య, వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, పెండ్యాల కొండల్‌రావు, పెండ్యాల వెంటేశ్వరావు, ముత్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## FORMAT C-1

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **Bagath Kumar Nomula**
**Plot No.33&34, New Sai Brundhavan Colony, Ibrahimpet, Haliya, Nalgonda Dist.**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTION TSLA-2023**

Name of the Constituency : **87-NAGARJUNA SAGAR ASSEMBLY CONSTITUENCY**

**1. Bagath Kumar Nomula** a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of Cases(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1. | JFCM Court Nidamanoor, Nalgonda District (transferred - information not available) | CC No. 181/2023 | For Appearance | Sec., 188, 269 of IPC and Sec., 51(b) of DM act for not wearing face mask in public place and not maintaining physical distance during by election-2021 campaign |
| 2. | JFCM Court Nidamanoor, Nalgonda District (transferred - information not available) | C.C. No. 183 of 2023 | For Appearance | Sec., 188, 269 of IPC and Sec., 51(b) of DM act for not wearing face mask in public place and not maintaining physicaldistance during by election-2021 campaign |
| 3. | JFCM Court, Nidmanoor, Nalgonda District (transferred - information not available) | CC No. 74 of 2022 | For Appearance | Sec., 188, 269 of IPC and Sec., 51(b) of DM act for not wearing face mask in public place and not maintaining physical distance during by election-2021 campaign |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & dates of orders | Description of office (s) and Punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| Nil | Not Applicable | Not Applicable | Not Applicable |

Sd/- **BAGATH KUMAR NOMULA**
87-Nagarjuna Sagar


బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

### కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

హాలియా: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లోని కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. ఆదివారం అనుముల మండలం కొత్తపల్లి, నిడమనూరు మండలం ఊట్కూర్‌కు చెందిన 20 కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు ఎమ్మెల్యే భగత్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో యాదయ్య, ఎల్లయ్య, పరుశురాం, ప్రసాద్, చందు, కార్తీక్, కోరే మల్లయ్య, మద్దేల నరేశ్, అశోక్, హరీశ్, అనిల్ ఉన్నారు. హాలియా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఉత్తూరి శ్రీనివాసరెడ్డి, బూడిద శేఖర్, పంగ లక్ష్మణ్, గార్లపాటి ఎల్లయ్య, మేదరి కోటేశ్, మురళి, ఉత్తూరి మట్టారెడ్డి, అలుగుల గోవిందరెడ్డి, నరేశ్, అమలేశ్, వెంకటేశ్వర్లు,అనిల్, పెద్దులు, ప్రభాకర్, శ్రీను తదితరులున్నారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి


గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా: నియోజకవర్గ అభివృద్ది బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం అనుముల మండలం కొత్తపల్లికి చెందిన మాజీ సర్పంచ్ సోదరుడు ఉత్తూరి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్సీ సమక్షం లో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు గులాబీ కండువా కప్పి ఎమ్మెల్సీ కోటిరెడ్డి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కారు గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే నోముల భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్‌నాయక్, పెద్దవూర ఎంపీపీ సలహాదారుడు సుందర్‌రెడ్డి, అల్లి పెద్దిరాజు, మాజీ సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, రిక్కల పెద్ద అచ్చిరెడ్డి తదితరులున్నారు.

### బీఆర్ఎస్‌లోకి చేరికలు

నిడమనూరు: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే బీఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. తుమ్మడంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్లయ్య, కొయ్యల సిద్దు, రాము, వెంకి, వెంకన్న, శ్రవణ్, రాంబాబు, అశోక్, రాంబాబు, మస్తాన్, విజయ్, నాగరాజు, మహేష్ ఆపార్టీకి రాజీనామా చేసి ఎంపీటీసీ యాదయ్య, వెంకన్న (బొక్కల్) ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నాయకులు పైసా సుధాకర్ రెడ్డి, చింతపల్లి వెంకన్న, రావుల గోవింద్, కొయ్యల ఆర్య, రెమడాల వంశీ, మేదరి కోటేష్, పోతుగంటి మైసయ్య, వలదాసు కృష్ణ తదితరులున్నారు.